క్లుప్తంగా

భగవద్గీతపై ప్రచారం

సారవకోట: మండలంలోని సత్రాం గ్రామానికి చెందిన త్రైత సిద్ధాంత ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞానవేదిక ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో భగవద్గీతపై అవగాహన కల్పించారు. వాండ్రాయి, చిన్నగుజ్జువాడ, పెద్దగుజ్జువాడ, మూగుపురం, సరియాపల్లి గ్రామాలలో ఆచార ప్రబోధానంద యోగేశ్వరులు రచించిన ఆధ్యాత్మిక త్రైత సిద్ధాంత గ్రంథాలను ప్రచారం చేశారు. జీవాత్మ, ఆత్మ, పరమాత్మ అను మూడు ఆత్మల వివరం తెలుసుకోవడం వలన మధ్యాత్మ ఆరాధనతో ధర్మముల స్థాపన జరుగుతుందని వివరించారు. కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు గుండ జనార్దనరావు, గుండ లక్ష్మి, తాతయ్య, భాస్కరరావు తదితరులున్నారు.

వైఎస్సార్‌సీపీలోకి ఆటో యూనియన్ ప్రతినిధులు



ఆటో డ్రైవర్లకు పార్టీ కండువాలు వేస్తున్న కృష్ణచైతన్య

నరసన్నపేట: ఆటో కార్మికులకు వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దృష్ట్యా టీడీపీ, జనసేన పార్టీకి చెందిన ఆటో డ్రైవర్లు 46 మంది సోమవారం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. పోలాకి మండలం పిన్నింటిపేట కూడలికి చెందిన ఆటో స్టాండ్ డ్రైవర్లు 46 మందికి పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య నరసన్నపేటలోని పార్టీ కార్యాలయంలో కండువాలు వేసి పార్టీలోనికి ఆహ్వానించారు. ఈ ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ విజయమే లక్ష్యంగా పనిచేస్తామని ఈ సందర్భంగా పార్టీలో చేరిన ఆటో డ్రైవర్లు మణికంఠ, టి. వసంతు, తిరుపతిరావు, కోటి, పి.రాములు తెలిపారు.

వాహనం ఢీకొని కల్వర్టు శిథిలం

సారవకోట: మండల కేంద్రంలోని గ్యాస్ ఏజెన్సీకి ఎదురుగా ఉన్న కల్వర్టును సోమవారం తెల్లవారు జామున గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. దీంతో కల్వర్ట్ పాడై పోయింది. జాతీయ రహదారి నిర్మాణ పనులు జరిగే సమయంలో రోడ్డుకిరువైపులా మండల కేంద్రంలో మురుగు నీటి కాలువలపై పలకలు ఏర్పాటు చేశారు. అయితే గుర్తు తెలియని వాహనం ఢీ కొనడంతో కాలువపై ఉన్న పలు పలకలు పాడై పోయాయి. పలకలు శిథిలం కావడంతో ఎవరైన వీటిని గమనించకపోతే ప్రమాదం బారిన పడే అవకాశం ఉంది.

గర్భిణులకు సామూహిక సీమంతాలు

నరసన్నపేట: స్థానిక మారుతీనగర్ సత్యసాయి బాబా మందిరంలో సోమవారం బాబా మాతృమూర్తి ఈశ్వరమ్మ డే సందర్భంగా గర్భిణులకు సామూహిక సీమంతాలు నిర్వహించారు. 13 మందికి సీమంతాలు చేపట్టారు. మందిరం మహిళా కమిటీ విభాగం సభ్యులు అమ్మాయమ్మ, రత్నప్రభ, రోహిణి, నిర్మళ, సత్యకుమారి, జ్యోత్స్నప్రియ పాల్గొన్నారు.

కృష్ణదాస్‌కు సైరిగాం గ్రామస్తుల బ్రహ్మరథం



జలుమూరు: సైరిగాంలో ప్రచారం చేస్తున్న కృష్ణదాస్

జలుమూరు: నరసన్నపేట అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్‌కు సైరిగాం గ్రామ ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తామంతా మీవెంటే ఉంటామన్నారు. ఓవైపు జోరు వర్షం..మరో వైపు ఈదురుగాలులు వీచినా జగనన్నకు జై..దాసన్నకు జేజే అంటూ వందలాది మంది నడిచి వెళ్లారు. సోమవారం సాయంత్రం సైరిగాం, లింగంన్నాయుడుపేట, మాకివలస గ్రామాల్లో ఎన్నికల ప్రచారాన్ని కృష్ణదాస్ చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను వర్తింపజేశారన్నారు.

సంక్షేమం..అభివృద్ధి రెండు కళ్లు

కూర్మనాథపురం, రామయ్యవలస, కొత్తూరు గామాల్లో వైఎస్సార్‌సీపీ సీఈసీ సభ్యురాలు ధర్మాన పద్మప్రియ ప్రచారం చేశారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమం, అభివృద్ధి రెండు కళ్లుగా భావించి పరిపాలన సాగించారన్నారు. నాయకులు ధర్మాన రాందాస్, ధర్మాన రామలింగంనాయుడు, ధర్మాన శ్రావణి, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, పీఏసీఎస్ అధ్యక్షులు పాల్గొన్నారు.

టీడీపీ ప్రచారంలో సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్!



ప్రచారంలో పాల్గొన్న కానిస్టేబుల్ హరి (వృత్తంలో ఉన్న వ్యక్తి)

టెక్కలి: టెక్కలి మండలం పాతనౌపడ గ్రామంలో టీడీపీ నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో అదే గ్రామానికి చెందిన సీఐఎస్ఎఫ్ కానిస్టేబుల్ పరపటి హరి పాల్గొనడంపై ఎన్నికల అధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడు తో కలిసి ఎన్నికల ప్రచారంలో పాల్గొనడంపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.



కంచుకోట

- ప్రముఖ వ్యాపార కేంద్రంగా వృద్ధి
- బ్రిటిష్ కాలం నుంచి ప్రత్యేక గుర్తింపు

నియోజకవర్గ **నరసన్నపేట** ముఖచిత్రం

నరసన్నపేట:

బ్రిటిష్ కాలం నుంచి నరసన్నపేటకు ప్రత్యేక స్థానం ఉంది. 1952లో నియోజకర్గాల పునర్విభజన జరిగినప్పటి నుంచి నియోజకవర్గ కేంద్రమైంది. స్వాతంత్ర్య సమరయోధులు, దాతలకు పెట్టింది పేరు. 1850 నుంచి తాలూకా కేంద్రంగా ఉంది. ఇక్కడి నుంచే కళింగపట్నం ఓడ రేవుకు బ్రిటిష్‌వారు రాకపోకలు సాగించేవారు. వ్యాపార కుటుంబాలు అధికంగా ఉండటంతో జిల్లాలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా గుర్తింపు పొందుతోంది. వరి పంటకు నెలవు. జిల్లాలో ఈ నియోజకవర్గ పరిధిలోనే ఎక్కువగా వరి విస్తీర్ణం ఉంది. దీంతో రైస్ మిల్లుల పరిశ్రమ బాగా అభివృద్ధి చెందింది. వందల సంఖ్యలో కుటుంబాలు దీనిపై ఆధార పడి జీవిస్తున్నాయి. 1969లో మేజరు పంచాయతీగా అభివృద్ధి చెందింది.

1850 నుంచి జిల్లాకు ప్రధాన వ్యాపార కేంద్రం.. వరి పంటకు కేరాఫ్ అడ్రస్ నరసన్నపేట. రైస్ మిల్లుల నుంచి బంగారు దుకాణాల వరకు నరసన్నపేట తీరే వేరు. రాజకీయంగా చక్కటి పరిణితి గల ప్రాంతం. ఒకప్పుడు ఈ నియోజకవర్గం కాంగ్రెస్‌కు బద్ధ వ్యతిరేకి. ధర్మాన సోదరుల రాకతో ఆ అభిప్రాయం మారింది. ఇప్పుడు వైఎస్సార్ సీపీకి కంచుకోటగా మారుతోంది.

నాడు నగిరికటకం

నరసన్నపేట నియోజకవర్గం గతంలో నగిరికటకం అని పేరుతో ఉండేది. 1952 నుంచి నరసన్నపేటగా మారింది. అప్పటి నుంచి నరసన్నపేట, సారవకోట తాలూకాల్లో కొంత భాగంతో నియోజకవర్గం ఉండగా.. 1987లో మండలాలు ఏర్పడిన తరువాత నరసన్నపేట, పోలాకి, జలుమూరు, సారవకోటల్లోని 126 పంచాయతీలను కలిపి నియోజకవర్గంగా కొనసాగింది. పునర్వవిభజన అనంతం నరసన్నపేట విస్తరించబడింది. నరసన్నపేటతోపాటు, పోలాకి, జలుమూరు, సారవకోట మండలాలను పూర్తిగా నియోజకవర్గ పరిధిలోనికి తీసుకువచ్చారు. తూర్పున బంగాళాఖాతం, దక్షిణ, పడమరలో వంశధార నది, ఉత్తరాన పాతపట్నం, టెక్కలి నియోజకవర్గాలు హద్దులుగా ఉన్నాయి.

వైఎస్సార్‌సీపీ హయాంలో..

- సంక్షేమ పథకాల ద్వారా నియోజకవర్గ ప్రజలకు రూ.**1475** కోట్ల లబ్ధి
- రూ.**431** కోట్లతో వివిధ అభివృద్ధి పనులు

రాజకీయ స్వరూపం..

నరసన్నపేట నియోజకవర్గంలో 39 ఏళ్లు కాంగ్రెస్ వ్యతిరేకులు ఆధిపత్యం కొనసాగిస్తూ వచ్చారు. ధర్మాన సోదరులు రాజకీయ ఆరంగేట్రం తరువాత వ్యూహాలు, సమీకరణలు మారడంతో కాంగ్రెస్‌కు విజయావకాశాలు పెరుగుతూవచ్చాయి. 1952లో ఇండియన్ కాంగ్రెస్ అభ్యర్థి హెచ్.సత్యనారాయణ దొర గెలుపొందారు. 2004 ఎన్నికల్లో కాంగ్రెస్ నుంచి ధర్మాన కృష్ణదాస్ ఆరంగేట్రం చేసి విజయం సాధించారు. విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ఆఫీసర్ హోదాలో పనిచేస్తూ వైఎస్సార్ పిలుపు మేరకు ఉద్యోగానికి రాజీనామా చేసి నరసన్నపేట నుంచి పోటీకి దిగారు. అప్పటినుంచి వరుసగా 2004, 2009, 2013, 2019ల్లో జరిగిన ఎన్నికల్లో కృష్ణదాస్ ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ వస్తున్నారు. 2013లో వైఎస్సార్‌సీపీలో చేరారు. అనంతరం వచ్చిన ఉప ఎన్నికల్లో తిరుగులేని నాయకుడిగా గుర్తింపు పొంది విజయం సాధించారు. 2019లో జిల్లాలోనే అత్యధిక మెజార్టీ 19,450 ఓట్లు సాధించారు.

నియోజకవర్గం: నరసన్నపేట

గ్రామ సచివాలయాలు	91
రైతు భరోసా కేంద్రాలు	91
విలేజ్ హెల్త్ క్లినిక్‌లు	83

ఓటర్లు	పురుషులు	స్త్రీలు
2,14,866	1,07,103	1,07,750



ప్రత్యేకతలు..

- జలుమూరు మండలం శ్రీముఖలింగంలో దక్షిణ కాశీగా పెరుగాంచిన శ్రీముఖలింగేశ్వరాలయం ఉంది. ఇక్కడ మధుకేశ్వరుడు రూపంలో పరమేశ్వరుడు కొలువై ఉన్నారు. రాష్ట్రంతోపాటు ఒడిశా నుంచి భక్తులు తరలివస్తారు. శివరాత్రికి నిర్వహించే చక్రతీర్థ స్నానాల్లో లక్షలాది మంది పాల్గొంటారు.
- ప్రధాన పంట వరి. నియోజకవర్గంలో 30 వేల హెక్టార్లలో వరి పండిస్తుంటారు. దీంతో ధాన్యం మిల్లుల పరిశ్రమ అభివృద్ధి చెందింది.
- నరసన్నపేటలో కళింగ కోమట్ల కుటుంబాలు ఎక్కువగా ఉన్నాయి. దీంతో జిల్లాలోనే కాదు, ఉత్తరాంధ్రాలో ప్రముఖ వ్యాపార కేంద్రంగా అభివృద్ధి చెందుతుంది. బంగారం, వెండి, స్టీల్ అమ్మకాలకు పేరుంది.
- విద్యాపరంగా ముఖ్య కేంద్రంగా మారింది. జిల్లాలో పలు ప్రాంతాలకు చెందిన విద్యార్థులు ఇక్కడికి వచ్చి విద్యాభ్యాసం చేస్తుంటారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలతో పాటు ప్రైవేట్‌గా అనేక కళాశాలలు ఉన్నాయి.
- పోలాకి మండలంలో గడిచిన పదేళ్లుగా ఆక్వా అభివృద్ధి చెందుతుంది. ఈ ఐదేళ్లుగా మరింతగా వృద్ధి చెందింది. 40 ఎకరాల వరకు ఆక్వా చెరువులు ఉన్నాయి.

హోం ఓటింగ్ పూర్తి

- ఉత్సాహంగా ఓటేసిన వృద్ధులు, దివ్యాంగులు

నరసన్నపేట: ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు 85 సంవత్సరాలు దాటి పోలింగ్ కేంద్రం వరకూ వెళ్లలేని వృద్ధులు నరసన్నపేట నియోజకవర్గంలో సోమవారం తమ ఇళ్ల వద్దే ఓటు హక్కును వినియోగించుకున్నారు. వృద్ధులకు హోం ఓటింగ్‌కు ప్రభుత్వం అవకాశం ఇవ్వడంతో నరసన్నపేట ఆర్వో ఈమేరకు ఏర్పాట్లు చేశారు. నియోజకవర్గంలో 115 మంది హోం ఓటర్లు ఉండగా..వీరిలో 110 మంది వృద్ధులు, దివ్యాంగులు ఓటు వేశారు. దీని కోసం 34 బృందాలను వినియోగించారు. ముందస్తుగా బీఎల్‌ఓతో సమాచారం ఇచ్చి వీరు వృద్ధులు, దివ్యాంగుల ఇళ్లకు వెళ్లి ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు ఓటు వేయించి బ్యాలెట్‌ను సీల్ చేసి కవరులో పెట్టి ఆర్వోకు అప్పగించారు. ఈ ప్రక్రియ అంతా సజావుగా జరిగిందని ఎన్నికల రిటర్నింగ్ అధికారి రామ్మోహనరావు తెలిపారు. బీఎల్‌ఓలు, మైక్రో అబ్జర్వర్లు, పోలీసు బందిబస్తు మధ్య సెక్టోరియల్ ఆఫీసర్లు హోం ఓటింగ్ పోలింగ్ సిబ్బంది సహకారంతో ఈ ప్రక్రియ సజావుగా జరిగింది. వృద్ధులు ఆనందం వ్యక్తం చేశారు. నరసన్నపేట మేజరు పంచాయతీ కొత్తవీధిలో 90 ఏళ్ల వృద్ధురాలుచే హోం ఓటింగ్‌లో అధికారులు ఓటు వేయించారు.

టెక్కలి: టెక్కలి నియోజకవర్గంలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. నియోజకవర్గంలో 26 మంది దరఖాస్తు చేసుకోగా.. వారిలో ఇద్దరు మరణించారు. మిగిలిన 24 మందికి ఇంటి వద్దనే అధికారులు ఓటు హక్కు కల్పించారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ పర్యవేక్షణలో హోమ్ ఓటింగ్ ప్రక్రియ పూర్తయింది. గతంలో ఎన్నడూ లేని విధంగా ఇంటి వద్దనే ఓటు హక్కు వినియోగించుకోవడంతో ఓటర్లు సంతృప్తి వ్యక్తం చేశారు.



నరసన్నపేట: ఓటు వేసిన తరువాత సిరా గుర్తును చూపుతున్న వృద్ధురాలు



టెక్కలి మెట్టవీధిలో హోమ్ ఓటింగ్ ద్వారా ఓటు వేస్తున్న దివ్యాంగురాలు రూప

కొనసాగుతున్న పోస్టల్ బ్యాలెట్ పోలింగ్

టెక్కలి: ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగుల కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో పోస్టల్ బ్యాలెట్ పోలింగ్ ప్రక్రియ సోమవారం కూడా కొనసాగింది. టెక్కలి నియోజకవర్గానికి సంబంధించి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన కేంద్రంలో మూడో రోజు 214 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఇప్పటి వరకూ 2,906 మందికి 2,604 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. ఎన్నికల రిటర్నింగ్ అధికారి నూరుల్ కమర్ పోలింగ్ ప్రక్రియపై ప్రత్యేక పర్యవేక్షణ చేశారు. అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా ప్రత్యేక బలగాలు బందోబస్తు నిర్వహించాయి.

నరసన్నపేటలో 175 మంది..

నరసన్నపేట: స్థానిక జూనియర్ కళాశాల కేంద్రంలో 175 మంది ఉద్యోగులు సోమవారం పోస్టల్ బ్యాలెట్‌ను వినియోగించుకున్నారు. ఉన్నతాధికారులు పోలింగ్‌ను పర్యవేక్షించారు.

చురుగ్గా ఓటర్ స్లిప్పులు పంపిణీ

నరసన్నపేట: నియోజకవర్గంలోని 2,14,866 మందికి ఓటర్ స్లిప్పుల పంపిణీ ప్రక్రియ చురుగ్గా జరుగుతుంది. స్లిప్పుల పంపిణీలో బీఎల్‌వోలు బిజీగా ఉన్నారు. మూడు రోజులుగా వీటిని పంపిణీ చేస్తున్నారు. మంగళవారానికి పంపిణీ పూర్తి చేయాలని అధికారులు ఆదేశించారు. సోమవారం నరసన్నపేట కొత్తవీధిలో స్లిప్పులు పంపిణీ చేశారు.

పోర్టు నిర్మాణంతో అచ్చెన్నకు ముచ్చెమటలు

- వైఎస్సార్‌సీపీ నాయకులు

కోటబొమ్మాళి: సంతబొమ్మాళి మండలంలో మూలపేట పోర్టు నిర్మాణంతో టీడీపీ నాయకుడు అచ్చెన్నాయుడుకు ముచ్చెమటలు పడుతున్నాయని వైఎస్సార్‌సీపీ నాయకులు అన్నారు. టెక్కలి నియోజకవర్గం అభివృద్ధి అతనికి ఇష్టంలేదని, అందుకే పోర్టు నిర్మాణాన్ని అడ్డుకొనేందుకు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిపై తప్పుడు విమర్శలు చేస్తున్నారన్నారు. కోటబొమ్మాళి వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, మండల వైఎస్సార్‌సీపీ నాయకుడు నేతింటి సింహాచలం స్థానిక పార్టీ కార్యాలయంలో విలేకరులతో సోమవారం మాట్లాడారు. మూలపేట పోర్టు నిర్మాణంపై ఇటీవల అచ్చెన్నాయుడు మాట్లాడుతూ ప్రకృతి ప్రసాదించిన సంపదను దోచుకొనేందుకు, ఆ ప్రాంత రైతుల భూములను బలవంతంగా కారుచౌకగా జగన్ తీసుకున్నారని చేస్తున్న ప్రచారంలో వాస్తవం లేదన్నారు.



మాట్లాడుతున్న వైఎస్సార్‌సీపీ నాయకులు

టీడీపీ ప్రభుత్వం వచ్చాక రైతులకు ధర పెంచి అదనంగా డబ్బులు ఇచ్చి న్యాయం చేస్తామని చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. 40 ఏళ్ల పరిపాలించిన కింజరాపు కుటుంబీకులు పోర్టు నిర్మాణం, జిల్లా అభివృద్ధిని ఎందుకు చేయలేకపోయారో చెప్పాలని డిమాండ్ చేశారు.

గతంలో ఏ ముఖ్యమంత్రి చేయలేని విధంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రంలో నాలుగు పోర్టులు, ఎనిమిది ఫిషింగ్ హార్బర్లను నిర్మిస్తున్నారని.. అవి అచ్చెన్నకు కనబడటంలేదా అని ప్రశ్నించారు. పోర్టు నిర్మాణంతో నిరుద్యోగులకు ఉద్యోగాలొస్తే అచ్చెన్నకు కడుపుమంటగా ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. నాయకులు దాసరి మోహనరావు, కమ్మకట్టు అప్పలరాజురెడ్డి ఉన్నారు.

జోరుగా ఫ్యాన్ గాలి



నరసన్నపేట: పాగోడులో వేతనదారులతో మాట్లాడుతున్న కృష్ణదాస్



కోటబొమ్మాళి: బంజరుపేటలో ఉపాధి వేతనదారులతో మాట్లాడుతున్న దువ్వాడ శ్రీనివాస్

- నరసన్నపేట వైఎస్సార్‌సీపీ అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్
- ఉధృతంగా ఎన్నికల ప్రచారం

ప్రచార పర్వం

జలుమూరు: రాష్ట్రంలో ఫ్యాన్ గాలి జోరుగా వీస్తోందని.. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసేందుకు అన్నివర్గాల ప్రజలు స్వచ్ఛందంగా ముందుకు వస్తారని నరసన్నపేట నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మాన కృష్ణదాస్ అన్నారు. మండలంలోని పెద్ద దూగాం, పాగోడు, వెలుసోద, చెన్నయవలస గ్రామాల్లో సోమవారం పర్యటించి ఉపాధి హామీ పథకం వేతనదారులతో మాట్లాడారు. అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలను సీఎం జగన్ చేరువ చేశారన్నారు. నాడు–నేడు పథకంతో ప్రభుత్వ పాఠశాలల రూపురేఖలను మార్చారన్నారు. ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా పేరాడ తిలక్‌ను ఫ్యాన్ గుర్తుపై ఓటువేసి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ నాయకులు ధర్మాన రాందాస్, రామలింగం నాయుడు, ఎంపీపీ వాన గోపి, మాజీ ఎంపీపీ బగ్గు రామకృష్ణ, వైస్ ఎంపీపీ తంగి మురళీకృష్ణ, అల్లాడ, చల్లవానిపేట పీఏసీఎస్ అధ్యక్షులు ఎం.శ్యామలరావు, రాజప్పలనాయుడు, సర్పంచ్‌లు తర్ర మాధవి, దామ మన్మథరావు, బొమ్మాళి ప్రసాద్, నాయకులు తండ్యేల జగన్నాథరావు, తర్ర జీవరత్నం, మూకళ్ల సత్యం, మండల పార్టీ అధ్యక్షుడు కనుసు సీతారాం, సచివాలయ కన్వీనర్ ధర్మాన జగన్, మండల సలహాదారు పైడి వితలరావు ఉన్నారు.



పోలాకి: తోటాడ వద్ద మాట్లాడుతున్న కృష్ణచైతన్య

ప్రచారం నిర్వహించారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా ధర్మాన కృష్ణదాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. డీసీసీబీ చైర్మన్ కరిమి రాజేశ్వరరావు, మండల పార్టీ అధ్యక్షుడు కణితి కృష్ణరావు ఉన్నారు.

చంద్రబాబువి బూటకపు హామీలు: దువ్వాడ శ్రీనివాస్

కోటబొమ్మాళి: చంద్రబాబు బూటకపు హామీలను నమ్మవద్దని టెక్కలి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి దువ్వాడ శ్రీనివాస్ ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఐదేళ్ల పాలనలో అన్నివర్గాల వారికీ మంచిచేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ఈ నెల 13వ తేదీన జరగనున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని కోరారు. కోటబొమ్మాళి మండలంలోని బంజరుపేట, లఖందిడ్డి, గంగరాం, ఎలమంచిలి, వెంకన్నపేట, గుంజిలోవ, రాయుపాడు, శ్రీజగన్నాథపురం, సరియాబొడ్డపాడు, దుప్పలపాడు, కొప్పలపేట, రేగులపాడు, సొడాం, తుంబయ్యపేట, నారాయణవలస, గంగుపేట, విశ్వనాథపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. నవరత్న పథకాలు కొనసాగాలంటే వైఎస్సార్‌సీపీకి మద్దతు పలకాలన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనకు, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని అభ్యర్థించారు. జెడ్పీటీసీ సభ్యుడు దుబ్బ వెంకటరమణారావు, పార్టీ మండల కన్వీనర్ నూక సత్యరాజు, వైస్ ఎంపీపీ బోయిన నాగేశ్వరరావు, నాయకులు అన్నెపు రామారావు, రోణంకి మల్లయ్య, తర్ర కామినాయుడు, పేడాడ వెంకటరావు, దుంగ శిమ్మన్న, దుక్క రామకృష్ణ, చింతాడ వరుణ్, చింతాడ అనిరుద్రుడు, సనపల కృష్ణమూర్తి, గొద్దు చిరంజీవి, అల్లు కల్యాణి, పంగ చంద్రరావు, తలగాన గణపతి, కవిటి రామరాజు, నేతింటి సింహాచలం, సుంకరి జనార్దన ఉన్నారు.

టీడీపీది మోసపూరిత మేనిఫెస్టో

నరసన్నపేట: టీడీపీ ఇటీవల ప్రకటించిన ఎన్నికల మేనిఫెస్టో మోసపూరితమైనదని పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. రావులవలస పంచాయతీ పరిధిలోని గుండవల్లిపేట, రావులవలస కాలనీల్లో ఎన్నికల ప్రచారం చేసి మాట్లాడారు. అధికార దాహంతో ఉన్న టీడీపీ ఎన్నికల వేళ అమలుకు అవకాశం లేని హామీలను ఇస్తోందని..వాటిని నమ్మి మోసపోవద్దని విజ్ఞప్తి చేశారు. వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు. పార్టీ నాయకులు పంచిరెడ్డి సత్యం, మద్దు కృష్ణ, బుల్లయ్య పాల్గొన్నారు.

కంబకాయలో..



నరసన్నపేట: కంబకాయలో ప్రచారం చేస్తున్న ధర్మాన శ్రావణి

కంబకాయ గ్రామంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిధర్మాన కృష్ణదాస్‌కు మద్దతుగా ఆయన పెద్ద కోడలు శ్రావణి ప్రచారం చేపట్టారు. ఇంటింటికీ వెళ్లి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని కోరారు. సర్పంచ్ పాగోటి కుసుమకుమారి, నాయకులు పాగోటి భరద్వాజ్, ప్రభాకర్, బైరి కాలిదాస్ ఉన్నారు.

టెక్కలి పట్టణంలో ప్రచారం హోరు..



టెక్కలిలో ప్రచారం చేస్తున్న నాయకులు

టెక్కలి: ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి సంక్షేమ పాలనను కొనసాగించాలని కోరుతూ టెక్కలి పట్టణంలో వైఎస్సార్‌సీపీ నాయకులు విస్తృతంగా ప్రచారం చేశారు. ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్, ఎంపీగా పేరాడ తిలక్‌ను గెలిపించాలని కోరారు. నాయకులు నర్సింగ్ నాథ్ సాబతో, పింకి ప్రధానో, పి.రాము ఉన్నారు.

ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలి



నరసన్నపేట: ఇంటింటా ప్రచారం చేస్తున్న శిష్టకరణాల సంఘం ప్రతినిధులు

నరసన్నపేట: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని శిష్టకరణ కార్పొరేషన్ డైరెక్టర్ సదాశివుని కృష్ణ కోరారు. వైఎస్సార్‌కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో శిష్టకరణాలకు ఎంతో మేలు జరిగిందన్నారు. సీఎంగా జగన్ గెలిస్తే మరింత మేలు జరుగుతుందని చెప్పారు. నరసన్నపేట పట్టణంలో శిష్టకరణాల కుటుంబాల ఇళ్లకు వెళ్లి ప్రచారం చేశారు. సంఘం ప్రతినిధులు ఆర్.ప్రభాకర్, వసంతకుమార్, ఆర్.వైకుంఠరావు, డి.వెంకటరమణ ఉన్నారు.

తిలక్, శ్రీనివాస్‌ను గెలిపించాలి



నందిగాంలో ప్రచారం చేస్తున్న నాయకులు

నందిగాం: సంక్షేమ పాలన అందించిన వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిని చేసుకునేందుకు ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి శ్రీకాకుళం ఎంపీగా పేరాడ తిలక్, టెక్కలి ఎమ్మెల్యేగా దువ్వాడ శ్రీనివాస్‌ను గెలిపించాలని ఎంపీపీ నడుపూరు శ్రీరామమూర్తి, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ జడ్యాడ జయరాం కోరారు. మండల కేంద్రమైన నందిగాం ఎస్సీ, బజారువీధుల్లో వారు ఎన్నికల ప్రచారం చేశారు. నాయకులు కురమాన బాలకృష్ణారావు, అంబోడి విష్ణు, అక్కురాడ లోకనాథం, మండల పార్టీ అధ్యక్షుడు తమిరె ఫాల్గుణరావ ఉన్నారు.

చంద్రబాబును నమ్మరు

పోలాకి: చంద్రబాబు అండ్ కో చెప్పే అబద్ధాలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని వైఎస్సార్‌సీపీ బీసీసెల్ జోనల్ ఇన్‌చార్జి, పోలాకి జెడ్పీటీసీ సభ్యుడు ధర్మాన కృష్ణచైతన్య అన్నారు. తోటాడ, దీర్ఘాశి గ్రామాల్లో పర్యటించి ఉపాధి వేతనదారులతో మాట్లాడారు. అనంతరం గొల్లలవలసలో

గ్రామాల్లో ముమ్మర ప్రచారం

సారవకోట: వైఎస్సార్ పార్టీ కార్యకర్తలు, నాయకులు సోమవారం ఇంటాంటా ప్రచారం ముమ్మరం చేశారు. ఈ నెల 13న జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. బుడితి, గొర్రిబంద గ్రామాల్లో ఆయా పంచాయతీ పార్టీ నాయకులు ప్రచారం చేశారు. జేఏసీ కన్వీనర్ నక్క తులసీదాస్, మాజీ సర్పంచ్ పల్లి కృష్ణారావు, పార్టీ ప్రచార కార్యదర్శి నిక్కు రాజశేఖర్, మెండ రామకృష్ణ, బోర సింహాచలం ఉన్నారు.

క్లుప్తంగా

గుడ్ మార్నింగ్ డి.గొనపపుట్టుగ



దినపత్రిక చదువుతున్న విజయ

కవిటి: సార్వత్రిక ఎన్నికల వేళ ప్రజలతో మమేకమవుతున్న ఇచ్ఛాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ గుడ్ మార్నింగ్ డి.గొనపపుట్టుగ కార్యక్రమంలో సోమవారం పాల్గొన్నారు. ఆదివారం రాత్రి పల్లెనిద్ర చేసిన ఆమె అక్కడే వేకువజామునే నిద్రలేచి స్థానికులతో మమేకమయ్యారు. ఈ ఐదేళ్లలో పంచాయతీలో జరిగిన మేలు తెలియజేశారు. రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా తనను ఆశీర్వదించాలని కోరారు.

పకడ్బందీగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ



కవిటిలో ఓటు వేస్తున్న వృద్ధురాలు

కవిటి: కేంద్ర, రాష్ట్ర ఎన్నికల సంఘం నిర్దిష్టమైన ఆదేశాల మేరకు ఈ సార్వత్రిక ఎన్నికల్లో తొలిసారిగా హోమ్ ఓటింగ్ ప్రక్రియ ప్రభుత్వ యంత్రాంగం సోమవారం నిర్వహించింది. ఈ మేరకు కవిటి మండలంలో 85 ఏళ్ల పైబడిన వృద్ధులు, తీవ్రంగా గాయపడినవారికి ఇంటివద్దనే ఉండి సార్వత్రిక ఎన్నికల్లో ఓటు హక్కు వినియోగించుకునే అవకాశం కల్పించారు. మండలంలో 17 మంది ఈ విధానంలో ఓటేసేందుకు అర్హత సాధించినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. దీనికోసం ఇంటివద్దే కౌంటర్ ఏర్పాటు చేశారు.

అక్రమ మద్యం పట్టివేత



సీజ్ చేసిన మద్యం బాటిళ్లు

కంచిలి: మండలంలోని పెద్ద శ్రీరాంపురం గ్రామంలో సోంపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో ఇన్‌స్పెక్టర్ ఆర్.జైభీమ్, సిబ్బందితో కలిసి సోమవారం తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో గ్రామానికి చెందిన పత్రి ప్రకాశరావు కిరాణా దుకాణంలో 12 మద్యం బాటిళ్లను పట్టుకున్నారు. అక్రమంగా అమ్ముతున్న ఈ మద్యం సీసాలను సీజ్‌చేసి, దుకాణ యజమాని ప్రకాశరావును రిమాండ్‌కు తరలించారు. ఎవరైనా మద్యం, నాటుసారా అక్రమంగా తరలిస్తున్నట్లైతే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. మద్యం, నాటుసారా రవాణా గురించి ఏదైనా సమాచారం తెలిస్తే 94409 02358 నంబర్‌కు తెలియజేయాలని కోరారు. సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ఈ తనిఖీల్లో సిబ్బంది మోహనరావు, కాంతారావు, భాను, నాయుడు పాల్గొన్నారు.

మత్స్యకార నాయకుడికే మద్దతు

- ఏపీ మత్స్యకార జేఏసీ పిలుపు



నినాదాలు చేస్తున్న మత్స్యకార నాయకులు

వజ్రపుకొత్తూరు రూరల్: మత్స్యకారుల జీవితాల్లో వెలుగులు నిండాలంటే పార్టీలకు అతీతంగా మత్స్యకార నాయకులనే అత్యధిక మెజారిటీతో గెలిపించుకుందామని ఏపీ మత్స్యకార జేఏసీ నాయకులు పిలుపునిచ్చారు. ఈ మేరకు మండలంలోని అక్కుపల్లిలో వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి సీదిరి అప్పలరాజుకు మద్దతుగా మత్స్యకార జేఏసీ, ఐక్యవేదిక సమక్షంలో సోమవారం ఎన్నికల ప్రచారం చేపట్టారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మత్స్యకారులను గుర్తించి రాష్ట్ర రాజకీయాల్లో సముచిత స్థానం కల్పించారన్నారు. తమ సామాజికవర్గానికి చెందిన నాయకుడు అప్పలరాజును మరోసారి గెలిపించుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందన్నారు. అనంతరం మత్స్యకారుల ఐక్యత వర్ధిల్లాలంటూ నినాదాలు చేశారు. కార్యక్రమంలో మత్స్యకార ఐక్య వేదిక అధ్యక్షుడు కొమర దేవరాజు, అగ్నికుల క్షత్రియ నాయకుడు రాజశేఖర్, ఫిస్కాస్ నాయకుడు సురాడ రాజారావు, మత్స్యకార నాయకులు లండ రామలింగం, యంపల్లి యోగి, నెయ్యిల వాసు పాల్గొన్నారు.

ఉరుములతో కూడిన వర్షం

కాశీబుగ్గ: పలాస–కాశీబుగ్గ జంట పట్టణాలతో పాటు, ఉద్దాన ప్రాంతమైన పలాస, మందస మండలాల్లో సోమవారం ఉరుములతో కూడిన వర్షం కురిసింది. దీంతో ఇటీవల ఎండలతో సతమతమవుతున్న ప్రజలకు ఉపశమనం లభించింది. వర్షంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి.

స్వేచ్ఛాపురం నుంచి ఇచ్ఛాపురం వరకు.. పురాతన కాలం నుంచి పునర్విభజన వరకు.. ఉద్దానం నుంచి సరిహద్దుల వరకు ఇచ్ఛాపురం నియోజకవర్గం ప్రస్థానం విశిష్టమైనది. కొబ్బరితో కోనసీమను తలపిస్తుంది. ఉద్యమాలతో ఉనికిని చాటుకుంటూ ఉంటుంది. కిడ్నీ మరణాలతో నిత్యం కన్నీరు పెడుతూ ఉంటుంది. ఇప్పుడిప్పుడే ఆ శోకం తగ్గుతోంది. ఏ రాజకీయ యాత్రకైనా చివరి మజిలీగా ప్రత్యేక గుర్తింపు పొందింది. ఒడిశా నుంచి చూస్తే ఇదే గేట్ వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్.

గేట్ వే ఆఫ్ ఆంధ్రప్రదేశ్



ఇచ్ఛాపురం పట్టణం

నియోజకవర్గ ఇచ్ఛాపురం ముఖ చిత్రం

వైఎస్సార్‌సీపీ హయాంలో..
సంక్షేమ పథకాల ద్వారా పేదలకు రూ.1473.86 కోట్లు
రూ.680.16 కోట్లతో అభివృద్ధి పనులు

- ఒడిశా నుంచి ప్రారంభమయ్యే తొలి నియోజకవర్గం ఇచ్ఛాపురం
- కొబ్బరితో కోనసీమను తలపించే సౌందర్యం
- మత సామరస్యానికి ప్రతీక
- సువిశాల తీరప్రాంతం సొంతం

కంచిలి

ఇచ్ఛాపురం నియోజకవర్గంలో ఇచ్ఛాపురం మున్సిపాలిటీతో పాటు ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట మండలాలు ఉన్నాయి. గతంలో ఈ నియోజకవర్గంలోని సోంపేట మండలంతోపాటు కంచిలి మండలంలో మూడు పంచాయతీలు సోంపేట నియోజకవర్గంలో ఉండేవి. నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పలాస నియోజకవర్గం ఏర్పడడంతో ఇచ్ఛాపురం నియోజకవర్గంలో సోంపేట మండలాన్ని, కంచిలి మండలంలో 4 పంచాయతీలను విలీనం చేశారు. కోల్‌కత్తా–చెన్నై రహదారికి ఆనుకొని, ఇటు ఒడిశా రాష్ట్ర సరిహద్దు ఇచ్ఛాపురం మున్సిపాలిటీ పరిధి పురుషోత్తపురం నుంచి అటు సోంపేట మండలం తాళభద్ర గ్రామం వరకు జాతీయ రహదారి విస్తరించి ఉంది.

రాజకీయ స్వరూపం

ఈ నియోజకవర్గం మొదటి నుంచి జనరల్ కేటగిరీకి కేటాయించబడింది. నియోజకవర్గం ఏర్పడిన మొదట్లో ఇక్కడ నుంచి రెడ్డిక సామాజిక వర్గానికి చెందినవారు 5 సార్లు ఎన్నికయ్యారు. తర్వాత కాళింగ సామాజికవర్గం వారు 4 సార్లు ఎన్నికయ్యారు. మరో 4 సార్లు కృష్ణాజిల్లా నుంచి రోడ్డు కాంట్రాక్టు పనులు కోసం వలస వచ్చిన డాక్టర్ మండవ వెంకట కృష్ణారావు తెలుగుదేశం పార్టీ నుంచి నాలుగు సార్లు ఎన్నికయ్యారు. ఒకసారి ఇచ్ఛాపురం రాజు కీర్తి చంద్రదేవ్, 2004లో కాంగ్రెస్ పార్టీ నుంచి మార్వాడీ సామాజిక వర్గానికి చెందిన నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ) ఎన్నికయ్యారు. ప్రస్తుతం వైఎస్సార్ సీపీ అభ్యర్థిగా పిరియా విజయ బరిలో ఉన్నారు.

నియోజకవర్గం ప్రత్యేకతలు

- ఈ నియోజకవర్గ కేంద్రం ఇచ్ఛాపురం పట్టణంలో స్వేచ్ఛావతి అమ్మవారి ఆలయం ఉంది. ఈ పట్టణానికి అమ్మవారి పేరుతో స్వేచ్ఛాపురం అని పేరుండేది. అది కాస్త ఇచ్ఛాపురంగా ఉచ్ఛరించడం జరిగింది.
- ఇచ్ఛాపురం పట్టణంలో పీర్లకొండ ఉంది. ఇది మాత సామరస్యానికి ప్రతీకగా నిలిచింది. ఈ కొండ మీద దర్గాలో ప్రతిఏటా మార్గశిర గురువారాల్లో ప్రత్యేక యాత్ర జరుగుతుంది. ఈ యాత్రకు హిందువులంతా పెద్ద సంఖ్యలో వెళ్లి ప్రత్యేక పూజలు చేస్తుండడం ఇక్కడ పూర్వం నుంచి వస్తున్న ఆచారం.
- సోంపేట మండలం బారువ సముద్రతీరం టూరిజం ప్రాంతంగా ఉంది. ఇక్కడ హరిత రిసార్ట్స్‌ను కూడా ప్రభుత్వం నిర్మించింది. ప్రస్తుతం ఈ రిసార్ట్స్‌ను ప్రైవేటు వాళ్లకు లీజు ప్రాతిపదికన అప్పగించారు.
- ఈ నియోజకవర్గంలో సముద్ర తీర ప్రాంతం సుమారు 30 కిలోమీటర్లు పొడవున ఉంది.



బారువ బీచ్ రిసార్ట్స్

- ఈ తీర ప్రాంతంలో కవిటి, బారువ పిక్నిక్ స్పాట్‌లుగా ఉన్నాయి.
- అదేవిధంగా బారువలో పురాతన దేవాలయాలు చాలా ఉన్నాయి. వీటికి చారిత్రక ప్రాధాన్యం ఉంది. ఇక్కడ కోటి లింగేశ్వర ఆలయం, జనార్దన ఆలయాలు అత్యంత పురాతనమైనవిగా చరిత్ర చెబుతుంది.
- ఈ నియోజకవర్గం మొత్తాన్ని ఉద్దాన ప్రాంతంగా సంబోధిస్తారు. ఇక్కడ సముద్ర తీరానికి ఆనుకొని కొబ్బరి, జీడి, మామిడి తోటలు 25 వేల ఎకరాల్లో ఉన్నాయి.

నియోజకవర్గం: ఇచ్ఛాపురం

నియోజకవర్గం ఏర్పడిన సంవత్సరం: 1951
మండలాలు: ఇచ్ఛాపురం, కవిటి, కంచిలి, సోంపేట
మున్సిపాలిటీ: ఇచ్ఛాపురం
మేజర్ పంచాయతీలు: కవిటి, సోంపేట, బారువ
వరి సాగుచేసే భూమి విస్తీర్ణం: 56,051 ఎకరాలు
జాతీయ రహదారి పొడవు: 30 కిలోమీటర్లు

ఓటర్లు	పురుషులు	స్త్రీలు	ఇతరులు
2,68,202	1,30,751	1,30,434	17



ప్రతీ పంచాయతీకి రూ.15.80 కోట్ల లబ్ధి

- మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు



మంత్రి సీదిరికి బొట్టు పెడుతున్న వృద్ధురాలు



వీరరామచంద్రపురం ప్రచారంలో నాయకులతో మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు

పలాస/కాశీబుగ్గ: పలాస మండలం పరిధిలో ఉన్నటువంటి ప్రతీ పంచాయతీకి జనాభా ఆధారంగా దాదాపు రూ.15 కోట్లకు పైగా డీబీటీ, నాన్ డీబీటీ రూపంలో లబ్ధి చేకూరిందని పలాస నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు అన్నారు. పలాస మండల పరిధిలో ఉన్నటువంటి కంబిరిగాం, కేదారిపురం, తామరాపల్లి, గంగుడవాడ, చినంచల, వీరరామచంద్రపురం, గోదావరి, పెదంచల, రాజగోపాలపురం, మరదరాజపురం, జగన్నాథపురం గ్రామాల్లో ఎన్నికల ప్రచారం సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేదారిపురం పంచాయతీకి రూ.15 కోట్లు, చినంచల పంచాయతీకి రూ.13 కోట్లు, పెదంచల పంచాయతీకి రూ.15కోట్లు పైగా అందాయన్నారు. అంతకుముందు వీరరామచంద్రపురం రాధాకృష్ణ మందిరం వద్ద ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి ఉంగ సాయికృష్ణ, మండల అధ్యక్షుడు పైల వెంకటరావు, నాయకులు బీడీ రావు, కంచరాన భాస్కరరావు, ఒడిశి రామారావు, బమ్మిడి దివాకర్, మచ్చ ధనరాజు, ఎంఎస్ మూర్తి, జోగారావు, ముకుంద, కాళ్ల తిరుమల తదితరులు పాల్గొన్నారు.

జోరుగా ప్రచారం..!

\- సాక్షి నెట్‌వర్క్

ఇచ్ఛాపురం, పలాస నియోజకవర్గాల్లో జోరుగా ఎన్నికల ప్రచారాలు సాగుతున్నాయి. వైఎస్సార్‌సీపీ నాయకులంతా ప్రతి ఇంటికీ వెళ్లి గత ఐదేళ్లలో జరిగిన మేలును తెలియజేస్తున్నారు. గ్రామాల్లో జరిగిన అభివృద్ధి పనులు వివరిస్తూ, మరోసారి వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని ఆదరించాలని కోరుతున్నారు.

ప్రచార పర్వం



ఇచ్ఛాపురం: ఓటు వేయడాన్ని వివరిస్తున్న చైర్‌పర్సన్ పిలక రాజలక్ష్మి



కంచిలి: జె.నారాయణపురంలో ఓటర్లకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం



కంచిలి: దాకరాపల్లిలో ప్రచారం చేస్తున్న బడియా నారాయణ తదితరులు



కంచిలి: పురుషోత్తపురంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న మోహన్‌రావు



కాశీబుగ్గ: మందస మండలం లోహరిబంద పంచాయతీ సానిలవారిగుడ్డిలో...



సోంపేట: జింకిభద్రలో గ్రామంలో....



సోంపేట: బెంకిలిలో గ్రామంలో...



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 10వ వార్డులో...



కాశీబుగ్గ: పలాస-కాశీబుగ్గ మున్సిపాలిటీ 20వ వార్డులో...



కాశీబుగ్గ: మందస మండలంలోని మధనాపురంలో ప్రచారం నిర్వహిస్తున్న శ్రీదేవి



సోంపేట: కొర్లాంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎంపీపీ డాక్టర్ నిమ్మన దాస్, జెడ్పీటీసీ తడక యశోద తదితరులు

ఆశీర్వదించండి.. అండగా ఉంటా

- వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం అభ్యర్థి పిరియా విజయ
- పలు గ్రామాల్లో ఎన్నికల ప్రచారం



కవిటి: ఉపాధి వేతనదారులకు ఓటు అడుగుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి పిరియా విజయ



కవిటి: దూగానపుట్టుగలో ప్రచారం నిర్వహిస్తున్న విజయ తదితరులు



కవిటి: బొరివంకలో తిలకం దిద్ది ఆశీర్వదిస్తున్న వృద్ధురాలు



సోంపేట: గొల్లగండిలో ఓటర్లతో మాట్లాడుతున్న పిరియా విజయ

కవిటి: రానున్న ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ఇచ్ఛాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆశీర్వదించాలని పిరియా విజయ కోరారు. మండలంలోని దూగానపుట్టుగ, సహలాలపుట్టుగ, బొరివంక పంచాయతీల్లో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. వైఎస్సార్‌సీపీ హయాంలో గత ఐదేళ్లలో నిష్పక్షపాతంగా సంక్షేమ పథకాలు అందజేశామని తెలియజేశారు. అలాగే ప్రతీ గ్రామంలో అభివృద్ధి పనులు చేపట్టామన్నారు. ఈసారి ఎన్నికల్లో తనకు ఒక్క అవకాశం ఇస్తే ప్రజలకు మరింత అండగా నిలుస్తానని పేర్కొన్నారు. అనంతరం నవరత్నాల ప్లస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, వైస్ ఎంపీపీ పి.నేతాజీ, వైస్ ఎంపీపీ-2 కర్రి గోపయ్య, వై.సీలయ్య, సర్పంచ్‌లు దూగాన భద్రాచలం, బెందాళం శ్రీరాంప్రసాద్, ఎస్పీ నారాయణస్వామి, నేతలు రవిప్రధాన్, బి.మురళి, దుద్ది సతీష్ తదితరులు పాల్గొన్నారు.

జగనన్నతోనే సంక్షేమం

సోంపేట: రాష్ట్రంలో మరోసారి సీఎంగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి వస్తేనే ప్రజలకు సంక్షేమం సక్రమంగా అందుతుందని పిరియా విజయ అన్నారు. మండలంలోని బారువ మేజర్ పంచాయతీ పరిధిలోని బారువ కొత్తూరు, గొల్లగండి పంచాయతీ పరిధిలోని గొల్లగండి, చేపల గొల్లగండి, రామయ్యపట్టణం, రుషికుద్ద పంచాయతీల పరిధిలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. గత ఐదేళ్లలో మత్స్యకారులకు అనేక సంక్షేమ పథకాలు అందజేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు యర్ర రజనీ, నాగం భాస్కరరావు, సంది సోనియా, పార్టీ నాయకులు ఈశ్వరరావు, అమర లోకనాథ, కర్రి కామేశ్వరరావు, సంది రాజు, రాజు, దండాసి తదితరులు పాల్గొన్నారు.

‘సీఎం జగన్ బహిరంగ సభను విజయవంతం చేద్దాం’



ఇచ్ఛాపురం: మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్



కవిటి: జగతిలో పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేస్తున్న మాజీ ఎమ్మెల్యే లల్లూ

కంచిలి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్ఛాపురం నియోజకవర్గ కేంద్రంలో మంగళవారం మధ్యాహ్నం 1.30 గంటలకు నిర్వహించబోయే సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి బహిరంగ సభను విజయవంతం చేద్దామని ఎమ్మెల్సీ నర్తు రామారావు పిలుపునిచ్చారు. ఈ మేరకు సోమవారం ఆయన కంచిలిలో పార్టీ నేతలు, కార్యకర్తలతో సమావేశాన్ని నిర్వహించారు. నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, మున్సిపాలిటీ నుంచి పెద్దఎత్తున పార్టీ క్యాడర్, అభిమానులు బహిరంగ సభకు వచ్చేలా ప్రచారం చేయాలని పిలుపునిచ్చారు. పార్టీ క్యాడర్ అంతా కలిసికట్టుగా సభను విజయవంతం చేద్దామన్నారు. సమావేశంలో కంచిలి ఎంపీపీ పైల దేవదాస్ రెడ్డి, మండల పార్టీ సీనియర్ నేత ఇప్పిలి కృష్ణారావు, మండల పార్టీ అధ్యక్షుడు వజ్జ మృత్యుంజయరావు, పీఏసీఎస్ అధ్యక్షుడు గుమ్మడి రామదాసు, మండల వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు లడ్డుకేశవపాత్రో, మాజీ ఏఎంసీ అధ్యక్షుడు కొల్లి ఈశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కవిటి: సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇచ్ఛాపురం బహిరంగ సభకు విచ్చేస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు తరలి రావాలని మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా(లల్లూ) కోరారు. ఈ మేరకు జగతిలో సోమవారం నిర్వహించిన మండల పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. మధ్యాహ్నం 12.30 గంటలకు ఇచ్ఛాపురం చేరుకొని సురంగిరాజా మైదానంలో, విద్యుత్ సబ్‌స్టేషన్ ఆవరణలోనే వాహనాలను నిలుపుదలచేసి మున్సిపల్ ఆఫీస్ జంక్షన్‌కు ప్రజలంతా నడిచివెళ్లాలని నిర్ణయించామన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ కడియాల ప్రకాష్, జేసీఎస్ కన్వీనర్ జల్లు యుగంధర్, పి నీలాచలం, పి.లక్ష్మణరావు, ఎస్.బాబూరావు, వై.నీలయ్య, కె.భీమసేన్, పి.శ్రీరాములు పాల్గొన్నారు.

ఇచ్ఛాపురం: పట్టణంలో సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే పిరియా సాయిరాజ్ కోరారు. పట్టణంలోని స్వేచ్ఛావతి నగర్‌లో ఉన్న పార్టీ కార్యాలయం ఆవరణలో మండలం, మున్సిపాలిటీ నాయకులతో కలిసి విలేకరుల సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిరాజ్ మాట్లాడుతూ సీఎం పర్యటనకు ప్రజలు పెద్ద ఎత్తున హాజరయ్యేలా పార్టీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు బాధ్యతలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే నరేష్‌కుమార్ అగర్వాలా, సీడాప్ చైర్మన్ సాడి శ్యామ్‌ప్రసాద్‌రెడ్డి, నియోజకవర్గ ఎన్నికల పరిశీలకుడు చింతాడ రవికుమార్, పీఏసీఎస్ అధ్యక్షుడు నర్తు నరేంద్రయాదవ్, ఏఎంసీ బాబురావు, జేసీఎస్ నియోజకవర్గ కన్వీనర్ చిట్టిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు పి.రాజశేఖర్‌రెడ్డి, జేసీఎస్ అధ్యక్షుడు సాలిన ఢిల్లి, ఆశిపురుషోత్తం, కారింగి మోహన్‌రావు, పిట్ట మామయ్య, కాళ్ల సత్యం, చాట్ల తులసీదాస్, దక్కత నూకయ్య, మోహన్‌దాస్ తదితరులు పాల్గొన్నారు.

నేడు మంత్రి అప్పలరాజు ప్రచారం

కాశీబుగ్గ: పలాస నియోజకవర్గం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మంత్రి డాక్టర్ సీదిరి అప్పలరాజు వజ్రపుకొత్తూరు మండలంలో మంగళవారం ఎన్నికల ప్రచారం నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు పూండీ గల్లీ గ్రామం, 10.30 గంటలకు శివరాంపురం, 11 గంటలకు పెద్దబాడం, మధ్యాహ్నం 12 గంటలకు బట్టుపాడు, 12.30 గంటలకు మహాదేవుపురం, సాయంత్రం 5 గంటలకు బెండి గ్రామం, సాయంత్రం 7 గంటలకు సీతాపురం–బొడ్డపాడు పంచాయతీలో ప్రచారం చేపట్టనున్నట్లు వెల్లడించారు.